

# ఘోరం

## అనూహ్యంగా కూలిన విమానం
## 242 మంది మృతి

### ఒళ్ళు గగుర్పొడిచేలా హృదయ విదారక ఘటన

ముక్కలైన విమానం.. చెల్లాచెదురుగా శరీర భాగాలు

మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూలిన విమానం.. 20 మంది మెడికోల మృతి..

### ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి


మృతులలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సహా 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీషర్లు

విమాన ప్రమాదంపై రాహుల్, సీఎం రేవంత్, చంద్రబాబు, మంత్రుల సంతాపం

ప్రధాని మోదీ, అమిత్ షా, రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి .. సుబ్రహ్మణ్యస్వామి డిమాండ్

" గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా కుప్పకూలిన విమానం పేలిపోయింది. దీంతో విమానం ముక్కలు ముక్కలైంది. విమానంలో 242మంది ప్రయాణికులు ఉండగా, ఒక్కరు కూడా బతికే అవకాశం లేదని, అందరూ చనిపోయారని అహ్మదాబాద్ పోలీసులు ప్రకటించారు. విమానంలో వెనక భాగం ముక్క మాత్రమే కనిపిస్తుండగా, మిగతా విమానం భాగం అంతా అట్ట ముక్కలుగా మారిపోయింది. -మహా నెట్ వర్క్

వివరాలు 3లో



మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఫ్లైట్‌లో ఉండగా తీసిన ఆఖరి చిత్రం

### కూలిన విమానంలో గుజరాత్ మాజీ సీఎం

విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు అధికారులు నిర్ధారించారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు


ANN తెలుగు


Follow: @ANNTELUGU

13-06-2025

మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 191 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

### విమానం ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

హైదరాబాద్: గుజరాత్ విమానం ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏ171 విమానం టేకాఫ్ సమయంలో కుప్పకూలడం అత్యంత దురదృష్టకరమన్నారు. విమానంలో 200 లకు పైగా ప్రయాణికులున్నట్టు చెబుతున్నారని, వారంతా సురక్షితంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. బాధితులకు అవసరమైన తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## చిన్న చేపలే వందల కోట్లు తింటే..

కాళేశ్వరం ఇంజనీర్ ఆస్తులపై విస్తుపోయే నిజాలు

కాళేశ్వరం ఖజానాలో భయపడుతున్న అధికారుల బాగోతం

**మహా:** బీఆర్ఎస్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించిన అధికారి, నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ కళ్లు చెదిరే ఆస్తులు కూడ బెట్టారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి.కోట్లు ఖరీదు చేసే విల్లా, అత్యంత లగ్జరీ స్కై స్క్రాపర్ ఫ్లాట్, పలు చోట్ల నాలుగు అంతస్తుల భవనాలు, స్థలాలు, పొలాలు, బంగారం.. హోటళ్లలో పెట్టుబడులు.. అంతేనా కుమారుడి పెళ్లి థాయ్‌ల్యాండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్. కనీసం పది కోట్లు ఖర్చు చేసి ఉంటారని అంచనా. శ్రీధర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.

మిగతా 2లో





## మృత్యు పిడుగులు

ఆదిలాబాద్‌లో జిల్లాలో ఏకకాలంలో ఆరుగురు మృతి


గాదిగూడ మండలంలో నలుగురు, బేలలో ఇద్దరు

వ్యవసాయ పనులు చేస్తుండగా ఘటన.. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం

**ఆదిలాబాద్, మహా**

ఎప్పుడు..ఏ క్షణంలో ప్రాణం పోతుందో ఎవరికీ తెలియదు. అప్పటిదాకా ఆనందంగా పొలం పనులకు వెళ్లిన వారు అంతలోనే విగత జీవులుగా మారారు. పొట్టకూటి కోసం వ్యవసాయ పనులకు వెళ్లిన ఐదుగురు మహిళలు, ఒక పురుషుడిని పిడుగుల రూపంలో మృత్యువు కబలించింది. ఆనందంగా పనుల్లో నిమగ్నమైన వారిని ఒక్కసారిగా పడిన పిడుగులు ప్రాణం తీశాయి. గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా పడిన పిడుగులకు ఆదిలాబాద్ జిల్లాలో ఏకకాలంలో ఆరుగురు మహిళలు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో 11మంది ఒకే పొలంలో పత్తి విత్తనాలు విత్తేందుకు వ్యవసాయ పనులకు వెళ్లారు. ఉదయం పొడిగానే కనిపించిన వాతావరణం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మేఘావృతమైంది. కూలీలంతా పొలంలోని గుడిసె దగ్గర భోజనం చేస్తున్నారు.

మిగతా 2లో




### సినీ సిటీకి హైదరాబాదును రాజధానిగా తీర్చిదిద్దాలి

- డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయండి
- 14న గద్దర్ సినిమా అవార్డులు అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- సినిమా రంగ సమగ్ర అభివృద్ధి సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



02

### రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- 36 మందిని బదిలీ చేసిన ప్రభుత్వం
- సీఎం రేవంత్ కొత్త సీపీఆర్వోగా గుర్రం మల్సూర్
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

02



### సంచలన మార్పులు

జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు ఛేంజ్

- ఆదిలాబాద్‌కు జూపల్లి.. నిజామాబాద్‌కు సీతక్క
- మెదక్‌కు వివేక్.. ఖమ్మంకు శ్రీహరి

వివరాలు 2లో

### కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా?

గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు రావడం లేదు

- పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి
- ఎక్స్ లో మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు

వివరాలు 2లో

# మృత్యు పిడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ఇదే సమయంలో వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు రావడంతో పాటు వారిపై ఒక్కసారిగా పిడుగు పడటంతో సిడాం రాంబాయి, పెందూర్ మాధవరావు, పెందూర్ సంజన, మంగం భీంబాయి అక్కడికక్కడే మృతి చెందారు. మిగితా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయ పడిన వారిని రిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఓ చిన్నారి ఉంది. ఘటన స్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మరోపక్క బేల మండలంలోని సాంగిడి గ్రామంలో ఇద్దరు మహిళలు వ్యవసాయ పనులకు వెళ్లగా పిడుగు పడటంతో నందిని అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. మరో మహిళ గాయపడింది. ఇదే మండలంలోని సోన్ కాస్ గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లిన కోవ సునీత పిడుగుపాటుకు గురై మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలోనూ పొలం పనులకు వెళ్లిన సమయంలో పిడుగు పడటంతో ముగ్గురు గాయపడ్డారు. పిడుగుపాటుతో ఆదిలాబాద్ జిల్లాలో ఒకే రోజున ఆరుగురు చనిపోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. బాధిత కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. గాయపడిన వారిని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. అనంతరం గాయపడి రిమ్స్ లో చికిత్స పందుతున్న బాధితులను సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పరామర్శించారు. వారికి వైద్యం అందిస్తున్న తీరును రిమ్స్ డైరెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందించాలని, గాయపడిన వారికి రూ.10లక్షల చొప్పున అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# చిన్న చేపలే వందల కోట్లు తింటే..

**కాళేశ్వరం ఇంజనీర్ ఆస్తులపై విస్తుపోయే నిజాలు**

**కాళేశ్వరం ఖజానాలో భయపడుతున్న అధికారుల బాగోతం**

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో ఒక విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, అమీర్‌పేటలో వాణిజ్య భవనంతో పాటు కరీంనగర్‌లో మూడు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాల్లో 3 ఇండిపెండెంట్ ఇళ్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, వివిధ ప్రాంతాల్లో మరో 19 ఓపెన్ ప్లాట్లు శ్రీధర్ పేరు మీద ఉన్నట్లు తేలింది. వీటితో పాటు రెండు కార్లు, పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు నిల్వలు కూడా ఏసీబీ అధికారులు కనుగొన్నారు. ఈ ఆస్తుల బహిరంగ మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని ఏసీబీ ప్రాథమికంగా అంచనా వేస్తోంది. నూనె శ్రీధర్ ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పీ డివిజన్ 8లో ఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను ఆయన పర్యవేక్షించారు. అంతేకాకుండా, ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. తన పదవిని అడ్డం పెట్టుకుని శ్రీధర్ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.

# సంచలన మార్పులు

**జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు ఛేంజ్**

- **ఆదిలాబాద్ కు జూపల్లి..**
- **నిజామాబాద్ కు సీతక్క**
- **మెదక్ కు వివేక్ .. ఖమ్మంకు శ్రీహరి**

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పుల జాతర చేస్తున్నారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులను మార్చడంతో పాటు ఏకంగా 36మంది ఐఎఎస్ లను కూడా మార్చారు. ఇందులో పలు జిల్లాల కలెక్టర్లు కూడా ఉన్నారు. ఆదిలాబాద్ ఇన్ ఛార్జి గా ఉన్న సీతక్కను నిజామాబాద్ కు, నిజామాబాద్ ఇన్ ఛార్జిగా ఉన్న జూపల్లి క్రిష్ణారావును ఆదిలాబాద్ కు మార్చారు. నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన వారికి జిల్లాలు అప్పగించారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా జూపల్లి కృష్ణారావు, నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్ నగర్ ఇన్‌చార్జిగా దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి ఇన్‌చార్జిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మరోవైపు 36మంది ఐఎఎస్ లను కూడా సీఎం రేవంత్ రెడ్డి బదిలీచేశారు. కీలకమైన రెవెన్యూతో పాటు పలు శాఖల అధికారులను కదిలించారు.

# సినీ సిటీకి హైదరాబాదును రాజధానిగా తీర్చిదిద్దాలి

**సినిమా రంగ సమగ్ర అభివృద్ధి సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**మహా:** సినిమా సిటీకి హైదరాబాద్ నగరాన్ని రాజధానిగా మార్చేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్ ) సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క సమాచార శాఖ కమిషనర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రులు, సబ్ కమిటీ సభ్యులైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదును సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా షూటింగ్ చేయాలంటే పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ వంటి వివిధ శాఖల నుంచి విడివిడిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది, ఫలితంగా సినీ పరిశ్రమ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ సమస్యను పరిష్కరించాలని సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల నుంచి ఇవ్వాల్సిన అనుమతులను ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఒక అధికారిని నియమించి వారి ద్వారా అన్ని శాఖల నుంచి అనుమతులు త్వరితగతన ఇప్పించేలా సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో షూటింగులు జరగడం మూలంగా పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాలు ఇతర వస్తువులు అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ కు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు మంజూరు చేసింది, ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి వాటి వివరాలను వచ్చే సమావేశం నాటికి తీసుకురావాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించారు. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ పై ఏర్పాటుచేసిన ఆర్ సీఎస్ కమిటీని వచ్చే సమావేశానికి పిలిపించాలని సూచించారు. ఈనెల 14న ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఫంక్షన్ ను న భూతో.. న భవిష్యత్తు అన్నట్టుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ రంగ ప్రముఖుల అందరిని ఆహ్వానించాలని, తెలుగు సినిమాతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సినీ నటులను గుర్తించి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. సమావేశంలో ఎఫ్ డీ సీ చైర్మన్ దిల్ రాజు, హోం శాఖ స్పెషల్ సిఎస్ రవి గుప్తా, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఎఫ్డిసి డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ సీపీఆర్వో గా గుర్రం మల్సూర్




**హైదరాబాద్, మహా :** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సీపీఆర్వో (చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్)గా గుర్రం మల్సూర్‌ను నియమించింది. ఈ మేరకు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. కాంట్రాక్ట్ బేసిస్‌లో మల్సూర్‌ను నియమించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్సూర్‌ను పరిశ్రమల శాఖ కమిషనర్‌గా నియమించింది. మే 31 వరకు పరిశ్రమల శాఖ కమిషనర్‌గా పనిచేసిన ఆయన ఆ తరువాత రిటైర్‌మెంట్ అయ్యారు. అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన మినరల్ డెవలప్ కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. గ్రూప్ 1 కేడర్‌కు చెందిన ఆయన ఇప్పుడు కాంట్రాక్ట్ పద్ధతిలో సీపీఆర్వోగా నియమితులయ్యారు.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

**మీ నిజాయితీయే.. మీ విలువైన ఆస్తి**

**ఆర్థిక ఆరోగ్య భద్రత సీఏల చేతుల్లోనే ఉంది.. చార్టెడ్ అకౌంట్లకు కేంద్రంగా హైదరాబాద్**

**సీఏ విద్యార్థుల జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




**మహా :** తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఐసీఏఐ), హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీఏ విద్యార్థుల జాతీయ స్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డుతో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీఏ విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీఏ కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారత దేశ ఆర్థిక, ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఐసీఏఐ) నిలుస్తుంది అన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. 1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజల నమ్మకానికి ఒక నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇందులో హైదరాబాద్ బ్రాంచ్ పాత్ర మరింత విశిష్టమైనది 14,500 మందికి పైగా సభ్యులు, 31,000 మందికిపైగా విద్యార్థులతో ఇది ఐసీఏఐకి విలువైన ఆభరణంగా నిలిచింది మీరు కేవలం అంకెలు, సంఖ్యలు కాదు ఒక శక్తి, ఒక ఆశయం, ఒక ప్రతిభకు ప్రతీక అన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ కావడం అంటే పరీక్షలు పాస్ కావడమే కాదు ఇది నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వ వికాసాన్ని కలగలిపిన ఒక ప్రయాణం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ ల బదిలీ

- **36 మందిని బదిలీ చేసిన ప్రభుత్వం**
- **సీఎం రేవంత్ కొత్త సీపీఆర్వోగా గుర్రం మల్సూర్**
- **ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**మహా:** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీ జరిగింది. 36 మంది అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

**బదిలీలు ఇలా:**

రెవిన్యూ కార్యదర్శి: లోకేష్ కుమార్
ఇంధనశాఖ కార్యదర్శి: నవీన్ మిట్టల్
రిజిస్ట్రేషన్ కార్యదర్శి : ఆర్ హనుమంతు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి గా , గనుల శాఖ అదనపు బాధ్యతలు : ఎన్ శ్రీధర్
ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కార్యదర్శి : శశాంక గోయల్
హైదరాబాద్ కలెక్టర్ : హరిచందన దాసరి
నిజామాబాద్ కలెక్టర్ : వినయ్ కృష్ణారెడ్డి
హన్మకొండ కలెక్టర్ :స్నేహశబరీష్
ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి: జ్యోతి బుద్ధప్రకాష్
తెలంగాణ ఆయిల్ ఫుడ్ ఎండీ: జే శంకరయ్య
ఆర్ అండ్ ఆర్ కమిషనర్ : శివకుమార్ నాw యుడు
సమాచార కమిషన్ సెక్రటరీ:భారతి లక్‌పతి నాయక్
స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్: ఈ నవీన్ నికోలస్
సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శి :చిట్టెం లక్ష్మి
మహిళాశిశు సంక్షేమ శాఖ, డైరెక్టర్: సృజన అదనపు బాధ్యతలు
వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శి,విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు :ఎల్ శివశంకర్
గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి :వీపీ గౌతమ్
సిద్దిపేట కలెక్టర్ :కే హైమావతి
సింగరేణి డైరెక్టర్: పీ గౌతమ్
మత్స్యశాఖ డైరెక్టర్ :కే నిఖిల
పర్యటకశాఖ ఎండీ :వల్లూరి క్రాంతి
ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవో :పీ ఉదయ్ కుమార్
టీజీపీఎస్సీ కార్యదర్శి: ప్రియాంక ఆల
సంగారెడ్డి కలెక్టర్ :పీ ప్రావీణ్య
మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్: మను చౌదరి
సివిల్ సప్లయిస్ డైరక్టర్ : మజుముల్లాఖాన్
ఖమ్మం జిల్లా కలెక్టర్: అనుదీప్ దురిశెట్టి
గౌరవ్ ఉప్పల్: తెలంగాణ భవన్‌కార్యదర్శి
ఆయుష్ డైరక్టర్: శ్రీకాంత్ బాబు
వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్: శ్రీమతి చహత్ బాజ్‌పాయ్
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ : ప్రఫుల్ దేశి
ఇండస్ట్రీస్ డైరక్టర్ : నిఖిల్ చక్రవర్తి
సీఎం సీఎంవో : మల్సూర్
తెలంగాణ హెచ్‌ఆర్సీ : కాంతి వెస్లీ
ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్: వాసం వెంకటేశ్వర్‌రెడ్డి

# ప్రణీత్ రావుకు నోటీసులు!

**నేడు సిట్ విచారణకు హాజరు కావాలని ఆదేశం**

**రేపు మరోసారి ప్రభాకర్ విచారణ.. హార్డ్ డిస్కుల ధ్వంసంపై రానున్న క్లారిటీ**



**మహా:** రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో సిట్ అధికారులు మరోసారి దూకుడు పెంచారు. ఇన్ని రోజులు అమెరికాలో ఉన్న కీలక వ్యక్తి అయిన ప్రభాకర్ రావు భారత్‌కి తిరిగి వచ్చి విచారణలో పాల్గొంటున్నారు. ఇప్పటికే రెండు సార్లు ఆయనను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ క్రమంలో విచారణను స్పీడ్ అప్ చేసిన అధికారులు.. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన వారిని వరుసగా విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇస్తుంది. ఇందులో భాగంగా.. ప్రణీత్‌రావును విచారించేందుకు సిట్ సిద్ధం అయింది. ఈయన ఫోన్ ట్యాపింగ్ కేసులో హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి మూసీలో పారేసినట్టు ఒప్పుకున్న విషయం తెలిసిందే. అయితే ఎవరి ఆదేశాలతో హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారనే అంశంపై సిట్ విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. కాగా హార్డ్ డిస్కుల ధ్వంసం వెనుక ప్రభాకర్ రావు ఉన్నట్లు మొదటి నుంచి అనుమానాలు ఉన్నాయి. దీంతో ఇద్దరిని కలిపి విచారించే అవకాశం ఉంది.

# నాకు మొదటి పార్టీ టీడీపీ... చివరిది బీజేపీ

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్**



**మహా :** తాను బీజేపీని వీడే ప్రసక్తే లేదని, తన చివరి రాజకీయ పార్టీ ఇదేనని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా చానళ్లలో తాను పార్టీ మారుతున్నానంటూ వస్తున్న వార్తలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజాసింగ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొంతకాలంగా తాను పార్టీ మారుతున్నానంటూ, కొత్త పార్టీ పెట్టబోతున్నానంటూ ప్రచారం జరుగుతోందని రాజాసింగ్ అన్నారు. గతంలో తనను పార్టీ నుంచి 14 నెలల పాటు సస్పెండ్ చేసినప్పటికీ, తాను పార్టీ మారే ఆలోచన చేయలేదని గుర్తు చేశారు. "అప్పుడే నేను వేరే పార్టీలోకి వెళ్లలేదు, ఇప్పుడు కూడా బీజేపీని వీడి వెళ్లను" అని ఆయన తేల్చిచెప్పారు. ప్రస్తుతం తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల వల్లే బీజేపీలో కొనసాగుతున్నానని, లేకపోతే ఎప్పుడో పార్టీని వీడిపోయేవాడినని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. తనకు మొదటి పార్టీ టీడీపీ అని, చివరి పార్టీ బీజేపీ అని అన్నారు. ఒకవేళ పార్టీని వీడాల్సి వస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటాను తప్ప, మరో పార్టీలో చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీలో తనను ఇబ్బంది పెడుతున్న వారిని కూడా వదిలిపెట్టబోనని ఆయన హెచ్చరించారు.

# కేటీఆర్, కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ఫిర్యాదు

- **సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బల్మూరి వెంకట్ కాంప్లైంట్**

**మహా :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని, అభ్యంతరకర పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బల్మూరి వెంకట్ పోలీసులకు ఇచ్చిన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కూడా సామాజిక మాధ్యమాల్లో సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారని ఆయన ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక నాయకుడిని కించపరచడమే కాకుండా, రాజకీయాల్లో సున్నితమైన వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని బల్మూరి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే ముఖ్యమంత్రి పరువుకు నష్టం కలిగించేలా ఈ పోస్టులు, వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. ఈ నేపథ్యంలో, కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బల్మూరి వెంకట్ పోలీసులను కోరారు. వారి వ్యాఖ్యలు, పోస్టులు సమాజంలో తప్పుడు సంకేతాలను పంపుతాయని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా వ్యవహరించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీసులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా?

**గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు రావడం లేదు**

**పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి**

**ఎక్స్ లో మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు**



**మహా:** రాష్ట్రంలో గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి..**

ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలన్నారు.

# మంత్రి వర్గంలో చాన్స్ ఇవ్వాలి

**గొల్ల కుర్మలకు ఎలాంటి పదవులు లేవు**

- **ఏకైక ఎమ్మెల్యే నేనే కాబట్టి మంత్రి పదవి ఇవ్వాలి**
- **ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు**



**మహా:** గొల్ల కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'గొల్ల కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినేటెడ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్ ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని కొనియాడారు.

# దేవుడి భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

**వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తాం.. మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**



**మహా:** మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుడి భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. దేవుడి భూములను కబ్జా చేసినట్లు తెలిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి శిక్షిస్తామని హెచ్చరించారు. గురువారం వరంగల్ వెళ్తున్న సమయంలో.. మేడ్చల్ నియోజకవర్గం చెంగిచెర్ల ఐఓసీ వద్ద కబ్జా చేసిన దేవాదాయ భూములను మంత్రి కొండా సురేఖ పరిశీలించారు. స్థానికులు కొందరు ఈ భూకబ్జా గురించి తనకు ఫిర్యాదు చేశారని కొండా సురేఖ చెప్పుకొచ్చారు. కొందరు భూబకాసురులు తమ భూములను మాత్రమే కాక దేవాదాయ భూములను కూడా కబ్జా చేశారని స్థానికులు తనకు ఫిర్యాదు చేసినట్లు కొండా సురేఖ వెల్లడించారు. గురువారం నాడు వరంగల్ వెళ్తున్న సమయంలోనే ఆమె ఇక్కడ ఆగి.. అధికారుల సమక్షంలో ఈ భూములను పరిశీలించారు.

# ఘోరం

## అనూహ్యంగా కూలిన విమానం
# 242 మంది మృతి

### ఒళ్ళు గగుర్పొడిచేలా హృదయ విదారక ఘటన

### ముక్కలైన విమానం.. చెల్లాచెదురుగా శరీర భాగాలు

మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కూలిన విమానం.. 20 మంది మెడికోల మృతి..

### ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మృతులలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సహా 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీషర్లు

విమాన ప్రమాదంపై రాహుల్, సీఎం రేవంత్, చంద్రబాబు, మంత్రుల సంతాపం

ప్రధాని మోదీ, అమిత్ షా, రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలి
.. సుబ్రహ్మణ్యస్వామి డిమాండ్



"గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా కుప్పకూలిన విమానం పేలిపోయింది. దీంతో విమానం ముక్కలు ముక్కలైంది. విమానంలో 242మంది ప్రయాణికులు ఉండగా, ఒక్కరు కూడా బతికే అవకాశం లేదని, అందరూ చనిపోయారని అహ్మదాబాద్ పోలీసులు ప్రకటించారు. విమానంలో వెనక భాగం ముక్క మాత్రమే కనిపిస్తుండగా, మిగతా విమానం భాగం అంతా అట్ట ముక్కలుగా మారిపోయింది. -మహా నెట్ వర్క్

ANN తెలుగు
మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ | 13-06-2025
WWW.MAHAADAILY.COM
03

## మేడే కాల్ వచ్చి.. అంతలోనే

మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీ ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది.

### ప్రమాదంపై మోదీ ఆరా

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి ఫోన్ చేసి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని చర్యలను వెంటనే తీసుకోవాలని మోదీ ఆదేశించారు. ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.



### 'కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి- రాహుల్ గాంధీ

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయక చర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.





## ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి

మరోవైపు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విమాన ప్రమాదంపై జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాడేపుల్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్టు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కుటంబాలకు సంఘీభావం ప్రకటించారు. విమాన ఘటనపై ఫ్రాన్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపుతున్నట్టు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థియరీ మాథౌ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకు,సన్నిహితులకు భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సానుభూతి తెలిపారు.

## విచారం వ్యక్తం చేసిన సినీ ప్రముఖులు

అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటన పట్ల పలువురు తెలుగు సినీ తారలు సహా దక్షిణాది చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ విషాద ఘటనపై ప్రముఖ తెలుగు నటుడు అల్లు అర్జున్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్ ద్వారా స్పందిస్తూ, 'అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఇది నిజంగా హృదయ విదారకమైన సంఘటన' అని పేర్కొన్నారు. ప్రముఖ నటుడు రామ్ చరణ్ కూడా ఈ దుర్ఘటనపై విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ప్రయాణికులు, సిబ్బంది, బాధితులు మరియు వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు. నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా బాధాకరం. ఈ ఘటనలో ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ ధైర్యం చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల గురించే నా ఆలోచనలు' అని ఎక్స్ లో పేర్కొన్నారు. నటుడు వరుణ్ తేజ్ కొణిదెల తన విచారాన్ని వ్యక్తం చేస్తూ, "అహ్మదాబాద్ విమాన ప్రమాదం గురించి విన్న హృదయ విదారక వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యుల కోసం నా ప్రార్థనలు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం, అండగా నిలవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే అమీ జాక్సన్, రకుల్ ప్రీత్ సింగ్, బెల్లంకొండ శ్రీనివాస్, ఆత్మిక, రెబా మోనికా జాన్ మరియు సినీ సాంకేతిక నిపుణులు రసూల్ పూకుట్టి, ఎస్.ఆర్. కదిర్ వంటి అనేక మంది ప్రముఖులు కూడా ఈ విషాద ఘటనపై తమ దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి దిగ్భ్రాంతి

ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిబ్బంది,ప్రయాణికులు కలిపి 200 మందికి పైగా విమానంలో ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోందని,పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయని వస్తున్న వార్తలు విచారకరం అన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మృతులకు రూ.కోటి పరిహారం

**- టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ప్రకటన**

టాటా గ్రూప్ అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటనపై టాటా గ్రూప్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.కోటి చొప్పన పరిహారం ప్రకటించింది. ఈ క్షణంలో తమ బాధ వర్ణనాతీతమని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నీ తామే భరిస్తామన్నారు. వారికి అవసరమైన సహకారం అందించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ విమానం కుప్పకూలడంతో ధ్వంసమైన బిజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.



## విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం

- విమానం పేలిన వెంటనే మంటలు వ్యాపించాయి
- డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతుల గురించి ప్రకటిస్తాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**మహా:** ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో ఆస్పత్రులకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ఆయన గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై ప్రకటన చేశారు. 'ఎయిరిండియా-171 విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు మరణించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. విమానంలో 230మంది ప్రయాణికులు ఉన్నారు. 12మంది సిబ్బంది ఉన్నారు. విమాన ప్రమాదం నుంచి ఒకరు క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. అతడిని కలిశాను. మృతుల గురించి తెలుసుకొనేందుకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాం. డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతుల గురించి ప్రకటిస్తాం. ఘటన జరిగిన వెంటనే గుజరాత్ సర్కార్ వేగంగా స్పందించింది. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాను. ప్రమాద సమయంలో విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉంది. విమానం పేలిన వెంటనే మంటలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితిలేకుండా పోయింది' అని అమిత్ షా వివరించారు.

## ఒకే ఒక్కడు..

- విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు
- బయటపడ్డ బ్రిటీష్ జాతీయుడైన విశ్వాస్ కుమార్ రమేశ్
- సివిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడు

**మహా:** అహ్మదాబాద్ విమాన ప్రమాదం నుంచి విశ్వాస్ కుమార్ రమేశ్ అనే ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో మృత్యుంజయుడిగా నిలిచిన ఏకైక ప్రయాణికుడు రమేశ్. అతడు స్వల్ప గాయాలతో ఘటనాస్థలం నుంచి నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు వైరల్ గా మారాయి. ఆ తరవాత అతడిని అహ్మదాబాద్ లోని అసర్వాలోని సివిల్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.

**బ్రిటీష్ జాతీయుడు..**

బ్రిటీష్ జాతీయుడైన 40 ఏళ్ల విశ్వాస్ తన కుటుంబాన్ని చూసేందుకు కొన్ని రోజుల క్రితం భారత్ వచ్చాడు. తన సోదరుడు అజయ్ కుమార్ రమేష్ (45)తో కలిసి యూకేకు తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ ప్రమాదంలో చిక్కుకున్నాడు. "టేకాఫ్ అయిన ముప్పై సెకన్ల తర్వాత పెద్ద శబ్దం రావడంతో విమానం కూలిపోయింది. ఇదంతా చాలా త్వరగా జరిగిపోయింది" అని ఛాతీ, కళ్లు, కాళ్లపై గాయాలైన విశ్వాస్ తెలిపారు.



**నా చుట్టూ మృతదేహాలే..**

బ్రిటీష్ జాతీయుడైన విశ్వాస్ తన కుటుంబాన్ని చూసేందుకు కొన్ని రోజులుగా భారత్ లో ఉండి తన సోదరుడు అజయ్ కుమార్ రమేష్ (45)తో కలిసి యూకేకు తిరిగి వెళ్తున్నాడు. ఇప్పటికీ బోర్డింగ్ పాస్ కలిగి ఉన్న విశ్వాస్ ఓ మీడియాతో మాట్లాడుతూ, "నేను లేచినప్పుడు, నా చుట్టూ మృతదేహాలు ఉన్నాయి. నాకు భయం వేసింది. నేను లేచి పరిగెత్తాను. నా చుట్టూ విమాన శకలాలు ఉన్నాయి. ఎవరో నన్ను పట్టుకుని అంబులెన్స్ లో ఎక్కించుకుని ఆసుపత్రికి తీసుకొచ్చారు. తాను 20 ఏళ్లుగా లండన్ లో ఉంటున్నానని, తన భార్య, బిడ్డ కూడా లండన్ లోనే నివసిస్తున్నారని విశ్వాస్ తెలిపారు. విమానంలో తన సోదరుడు అజయ్ వేరే వరుసలో కూర్చున్నాడని చెప్పారు. 'మేం దయ్యూను సందర్శించాం. అతను నాతో ప్రయాణిస్తున్నాడు మరియు నేను ఇక అతన్ని కనుగొనలేను.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన స్థలంలో సమన్వయంతో సహాయక చర్యలు తీసుకోవాలని రామ్మోహన్ నాయుడు ఎమర్జెన్సీ టీంలను ఆదేశించారు. విమానం ప్రమాదం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించానని, అహ్మదాబాద్‌కు తాను పయనమయ్యానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకొని విజయవాడ నుంచి హుటాహుటిన అహ్మదాబాద్‌కు బయల్దేరారు మంత్రి రామ్మోహన్ నాయుడు. డీజీసీఏ, ఎయిరిండియా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పరిస్థితిని మంత్రి సమీక్షించారు. ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానని.. సహాయ బృందాలు ఇప్పటికే ఘటనా స్థలంలో ఉన్నాయని మంత్రి తెలిపారు.



# ఉపఎన్నిక ముఖచిత్రం

# జూబ్లీహిల్స్ రాజకీయం

ANN తెలుగు
మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ | 13-06-2025
WWW.MAHAADAILY.COM




## మూడు పార్టీల్లో.. టికెట్ ఫైట్

## రేసులో హేమాహేమీలు

### ఒక్కో పార్టీ నుండి భారీగా ఆశావహులు





**మహా ప్రత్యేకం**

మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక ఖాయమైంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో కలిపి నాలుగుమాసాల్లోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముంది. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పేరులో జూబ్లిహిల్స్ ఉన్నా.. నియోజకవర్గంలో మాత్రం జూబ్లిహిల్స్, బంజారాహిల్స్ లు ఉండవు. ఇది పక్కా మాస్. ఒకటి, రెండు కాలనీలు మినహా ఎక్కువగా మాస్, మైనారిటీలు ఉండే విలక్షణ నియోజకవర్గం. జూబ్లిహిల్స్ లో మొత్తం 2,90,877మంది ఓటర్లుండగా, ఇందులో ముస్లింలు అత్యధికంగా 33.4 శాతం ఉన్నారు. ఎస్సీలు 6 శాతం, ఎస్టీలు 1.4 శాతం ఉన్నట్లు అంచనా. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే ఈ నియోజకవర్గంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ కు, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఆధిక్యం దక్కింది.

### హేమాహేమీల గురి

ఇంటికి పెద్దదిక్కు కోల్పోయి దు.ఖంలో ఉన్నా.. రాజకీయ వారసత్వం కొనసాగించేందుకు మరోసారి గోపినాథ్ కుటుంబం నుండే బరిలోకి దిగే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో మాగంటి సునీత పేరు వినబడుతోంది. బీఆర్ఎస్ నుండి మరికొందరికి గతంలో హామీ ఉండడంతో వారు కూడా టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కుటుంబం మాగంటి కుటుంబానికి అండగా నిలుస్తోంది. అయితే సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీటును కోల్పోవడంతో.. జూబ్లిహిల్స్ సీటు విషయంలో ఆచితూచి వ్యవహరించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ నుండి ఎందరో నేతలు యాక్టివ్ గా తిరిగారు. పారిశ్రామిక వేత్త కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, తదితరులతో పాటు చింతల రామచంద్రారెడ్డి, లంకల దీపక్ రెడ్డి తదితర నేతలు రేసులో ఉన్నారు. కాంగ్రెస్ కు ఈ సీటు అడ్వాంటేజ్ గా ఉండడంతో టికెట్ కోసం తీవ్ర ఫైట్ ఉంది. ప్రతీ పార్టీలో పదిమందికి పైగా ఆశావహులు ఉన్నారు.

### ఇవీ జూబ్లిహిల్స్ నియోజకవర్గ డివిజన్లు


1. ఎర్రగడ్డ
2. బోరబండ
3. యూసుఫ్ గూడ
4. వెంగళరావునగర్
5. రహమత్ నగర్
6. షేక్ పేట్




**కాంగ్రెస్ టికెట్ రేస్**




**బీజేపీ టికెట్ రేస్**




**బీఆర్ఎస్ టికెట్ రేస్**

### ఎన్నికల షెడ్యూల్

బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో (సాధారణంగా అక్టోబర్-నవంబర్ 2025లో జరిగే అవకాశం ఉంది) జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక కూడా నిర్వహించబడవచ్చు. ఎన్నికల సంఘం సాధారణంగా ఉప ఎన్నికలను ఆరు నెలల్లోపు నిర్వహిస్తుంది, కాబట్టి అక్టోబర్ 2025 నాటికి షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఈసి నుంచి అధికారిక నోటిఫికేషన్ ఇంకా రాలేదు.

### బీఆర్ఎస్


మాగంటి గోపినాథ్ బిఆర్ఎస్ నుంచి వరుసగా 2014, 2018, 2023 ఎన్నికల్లో గెలిచిన సమర్థవంతమైన నాయకుడు. ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు సన్నాహాలు చేస్తోంది. స్థానికంగా పట్టు ఉన్న నాయకులు, మాగంటి గోపినాథ్ కుటుంబ సభ్యులు లేదా కొత్త ముఖాలు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. కేసీఆర్ ఈ సీటును కైవసం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు.

### భారతీయ జనతా పార్టీ

జూబ్లిహిల్స్‌లో బిజెపి గతంలో గణనీయమైన ఓట్లు సాధించింది (2023లో లంకల దీపక్ రెడ్డి 25,866 ఓట్లు సాధించారు). ఈ ఉప ఎన్నికలో పట్టు సాధించేందుకు స్థానిక నాయకులతో పాటు, రాష్ట్ర స్థాయి నాయకులు టికెట్ కోసం పోటీలో ఉండవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సికింద్రాబాద్ సీటు (జూబ్లిహిల్స్ ఈ లోక్‌సభ పరిధిలో ఉంది) గెలవడం వారికి ఊపునిచ్చింది.

### కాంగ్రెస్

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఈ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2023లో మహ్మద్ అజహరుద్దీన్ ఇక్కడ 64,212 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సీటును గెలుచుకోవడానికి బలమైన అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశం ఉంది. స్థానిక సమీకరణాలు, కులసీమకరణలను దృష్టిలో ఉంచుకుని టికెట్ ఆశావహుల మధ్య తీవ్ర పోటీ ఉంది.



# 11 ఏళ్లలో మహిళల ఆకాంక్షలకు రెక్కలు తొడిగిన మోదీ

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి



**వరంగల్ మహా;** బీజేపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలోని కే కన్వెన్షన్ హాల్ లో కార్య క్రమ నిర్వహణ జిల్లా కన్వీనర్ కుసుమ సతీష్ అధ్య క్షతన గురువారం స్వతంత్ర భారతవని లో గత 11 సంవత్సరాల సూపరిపాలన పై సంబరాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తోపాటు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనపై ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీ ఎగ్జిబిషన్ ని ప్రారంభించి వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రా మాన మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు. 140 కోట్ల మంది భారతీ యుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్ని తత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. "మా సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో, వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

# ప్రధాన సమస్య యావర్ రోడ్డు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల, మహా:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగిందని.20082009 లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు కోసం బై పాస్ రోడ్డు వేసి, గొల్లపల్లి, ధర్మపు రి రోడ్డుతో లింక్ చేశామని, 60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలని విన్నవించామని.టౌన్ ప్లానింగ్ అధికారు లు కూడా ప్రతిపాదించారని,2018 లో యావ ర రోడ్డు విస్తరన చేపడితే. కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్త దో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారని,బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యాల యాల వద్ద రోడ్డు విస్తరించారని,విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేదని, ప్రభు త్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చి ఐదేళ్లు గడిపారని.ఎమ్మెల్యే ఎన్నిక ల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నాకున్న అనుభవం, జగిత్యాల అభివృద్ధి కోసం యావర్ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి నిధులు జూన్ 29, 2024న ముఖ్య మంత్రికి లేఖ రాశానని. ముఖ్యమంత్రి స్పందించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించడంతో అన్న పూర్ణ చౌరస్తా నుండి నూతన బస్టాండ్ వరకు 100 కోట్లు అవసరం అవుతాయని అధికారులు డిసెంబర్ 2024లో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ ద్వారా నివేదిక సమర్పించారని.కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యాల చుట్టూ వి స్తరించిన ప్రాంతల కోసం రూ 20 కోట్లు, పట్టణ పరిధిలో రూ 50 కోట్లు స్పెషల్ గ్రాంట్ గా మంజూరు చేసిందని. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు యావర్ రోడ్డు విస్తరణ ప్రధానంగా సమస్యగా భావిస్తున్న తరుణంలో ప్రణాళిక బద్దంగా, యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ 50 కోట్లు వెచ్చించాలని,యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత, యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో రోడ్డు నిర్మాణానికి కూడా ఎంపీ సహకారం తీసుకుని నిధులు మంజూరు చేసుకునే అవకాశం ఉందని.రాష్ట్రప్ర భుత్వం జగిత్యాల మున్సిపాలిటీకి ప్రత్యేకంగా కేటాయిం చిన 50 కోట్లు రోడ్డు విస్తరణలో నిర్మాణాలు కోల్పోయే వారికి పరిహారం చెల్లింపులు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరారు. కలెక్టర్ చొరవ చూపాలని అన్నారు. డబుల్ బెడ్రూ మ్ లబ్దిదారులు 3500 కుటుంబాలను గుర్తించి, వివిధ వార్డుల్లో నీ ఓటర్ల తో నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ నీ రెండు వార్డులుగా విభజన చేయాలి. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్ కు లేఖ రాశాను.నూకపల్లి లో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.ఈ సమావే శంలో బండ శంకర్, కొత్త మోహన్, చందా రాధ కిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్,గుండా మధు,గిరి ధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా:** విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్ర భుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భం గా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియా డ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లి దండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రోత్సహిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ గదిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.

# జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లాలోని ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచే సిన బడిబాట కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయం తో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతు న్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాం క్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠ శాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థుల ను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, పుస్తకాలు, అందజేశారు.

# విమానాశ్రయంలో రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** మామునూరు విమానాశ్రయం లో రోడ్ల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారు లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి మామునూరు విమానాశ్రయంలో రోడ్ల నిర్మాణం చేపట్టే ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పల్లి నుండి నేషనల్ హైవే వరకు, నక్కల పల్లి నుండి గాడిపల్లి గాడిపల్లి బైపాస్ వరకు ఏర్పాటు చేయనున్న తదితర రోడ్ల స్థలాలను పరిశీలించి ప్రభు త్వానికి పంపడానికి త్వరితంగా ప్రతిపాదనలు సమ ర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి రమేష్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ,మహా :** గడిచిన ఐదు నెలల్లో జిల్లా వ్యా ప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమా నలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు (5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ ) వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించ డంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహన దారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# డ్రైనేజీ కంపుతో స్థానిక ప్రజల అవస్థలు





**వరంగల్ మహా;** బల్దియా పరిధిలోని 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీ 11645 ఇంటి ఆవరణలో డ్రైనేజీ కాలువ ద్వారా వెలువడే మురుగునీరు ఇళ్లలోకి చేరి దుర్వాసన దోమలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టూ అనారోగ్యాలకు గురి అవుతున్నామని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న వర్షం పడితేనే డ్రైనేజీ కాలువ నిండి అటువైపు నుండి ఇటు వైపుకు మురుగునీరు పోయే అవకాశం లేకపోవడం తద్వారా వర్షపు నీరు తో పాటు డ్రైనేజీ ము రుగునీరు ఇండ్లలోకి చేరి కంపుతో భరించలేకపోతు న్నామని వారు చెబుతున్నారు. అంతేకాకుండా డ్రైనేజీ కాలువలు అభివృద్ధి చేయకపోవడం డ్రైనేజీ కాలువను ఆనుకునే ఓ భవన నిర్మాణం చేపడుతూ కాలువలోనే నిర్మాణానికి సంబంధించిన పరికరాలను ఉంచడం వల్ల ఉన్న కాస్త డ్రైనేజీ కాలువ కూలిపోయే ప్రమాదం లేకపోలేదు. రోడ్డుకు ఇరువైపులా మధ్యలో ఉన్న రోడ్డుపై డ్రైనేజీ కాలువలు కలిసేలా ఓ పైపు వేయాలని ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు. చివరికి స్థానికులు కొంత మంది జిడబ్ల్యూఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా వారు స్పందించి తాత్కాలిక మరిమత్తుల కోసం వచ్చిన సిబ్బందిని కూడా తాత్కాలిక మరమ్మతులు వద్దని డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించేందుకు బడ్జెట్ వచ్చాకే మరమ్మతులు చేయాలని బల్దియా సిబ్బందిని తిరిగి పంపించారని స్థానికులు చెబుతున్నారు. స్థానిక రాజకీయ నాయకుల్లో సమన్వయం లోపం వల్ల మితి మీరిన రాగద్వేషాలకు పోయి డివిజన్ ప్రజలను ఇబ్బం దులు పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా కార్పొరేటర్ చొరవ తీసుకొని బల్దియా అధి కారులతో మాట్లాడి కనీసం తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# సుబేదారి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.రంజిత్

**హన్మకొండ మహా;** హన్మకొండ నగరంలోని సుబేదారి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం రంజిత్ గురువారం బాధ్యతలు స్వీకరించా రు. హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ సిఐ గా ఏం రంజిత్ ను నియమిస్తూ మంగళవారం పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు, సిబ్బంది తో పాటు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బడులు షురూ..

- పున ప్రారంభమైన విద్యా సంస్థలు
- తొలి రోజునే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ
- బడిబాటతో సర్కారు బడుల్లో 2556 విద్యార్థుల చేరిక



**ఆదిలాబాద్, మహా:** జిల్లాలో బడి గంట మోగింది. గురువారం నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రా రంభమైంది. రెండు నెలల వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు బడిబాట పట్టారు. ఇన్నాళ్లు ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు ఇక నుంచి పుస్తకాల తో కుస్తీ పట్టనున్నారు. విద్యార్థుల రాకతో పాఠశాలల్లో సందడి వాతావరణం కనిపించింది.కొన్ని పాఠశాల ల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బొట్టు పెట్టి స్వాగతం పలికారు. మరి కొన్ని పాఠశా లల్లో పండగ శోభను తలపించేలా ఏర్పాట్లు చేసి వి ద్యార్థులను స్వాగతించారు. ఈ నెల 6వ తేదీ నుంచే బడిబాట కార్యక్రమం ప్రారంభం కాగా.. ఉపాధ్యా యులు గ్రామాల బాట పట్టారు. వారి కృషి ఫలితంగా ఇప్పటి వరకు జిల్లాలో 2556 మంది విద్యార్థులు నూతనంగా సర్కారు బడుల్లో ప్రవేశం పొందారు. ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనున్న దృష్ట్యా మరింత మంది విద్యార్థులు చేరే అవకాశం ఉంటుందని విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు.సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు సైతం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. వీటితో పాటు మధ్యాహ్న భోజనం, సమరూప దుస్తులు అందిస్తోంది. జిల్లాలో విద్యార్థులకు 4,83,110 పాఠ్య పుస్తకాలు అవసరం కాగా ఇప్పటి వరకు 4,60,931 పుస్తకాలు చేరుకున్నాయి. ప్రస్తుతం మండల విద్యా వనరుల కేంద్రాలకు చేరుకోగా.. నేటి నుంచి వీటిని బడుల్లో విద్యార్థులకు పంపిణీ చేశారు. వీటితో పాటు సమరూప దుస్తులకు కూడా తొలి రోజునే అందించారు. ముఖ్యంగా ఈ నెల 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టగా.. ఇప్పటి వరకు జిల్లాలో 2556మంది విద్యార్థులు కొత్తగా చేరారు. ఇందులో కొంత మంది ఒకటో తరగతిలో కొత్తగా చేరగా.. మరికొంత మంది ఆయా ప్రైవేటు పాఠశాలల నుంచి చేరినట్లు అధికారులు చెబుతున్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ మహా;** ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదా రులు సద్వినియోగం చేసు కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సం బంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్ద న్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వ హించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవ గాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# అంగనవాడీ కేంద్రాలలో బడిబాట



**కాటారం, మహా :** అంగన్వాడీ సెంటర్లో 10 నుంచి 17 వరకు జరిగే అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాంలో భాగంగా కాటారం అంగన్వాడి సెంటర్లో బడిబాట నిర్వహించారు ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ శివరాణి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రత్యేక ప్రోగ్రాంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీలో పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకునేందుకు రంగురంగుల బొమ్మలు పుస్తకాలు ఆట వస్తువులు ఉంటాయి. పిల్లల అభివృద్ధికి దోహదపడేందుకు ప్రియద ర్శని సిలబస్ ద్వారా టీచరు పిల్లలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇంగ్లీషు,తె లుగు రైమ్స్ కథలు వివిధ అంశాలపై సంభాషణ ఆటలు, డ్రాయింగ్ కలరింగ్ ఆక్టివిటీస్ ద్వారా పిల్లలకు విద్యను చెప్పడం జరుగుతుంది. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఆడుకునేందుకు భాషాభివృద్ధికి మరియు సాంఘిక భావోద్వేగ అభివృద్ధికి అవకాశం కల్పిస్తున్నారు. అలాగే పూర్వ పటనం, లిఖిత, వ్రాత నైపుణ్యాలను మెరు గుపరిచేందుకు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి సెంటర్ పరిధిలోని లబ్ధిదారులు అందరు కూడా అంగన్వాడి లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలి . రెండున్నర సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగ న్వాడీ సెంటర్ కి పంపించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్జీవో కోఆర్డినేటర్ సమ్మయ్య మాట్లాడుతూ పిల్లలకు అంగన్వాడి సెంటర్లో కార్నర్స్ ద్వారా విద్యను అందిస్తున్నామని, ఈ కార్నర్స్ ద్వారా పి ల్లలకు శారీరక అభివృద్ధి సామాజిక భావోద్వేగా, నైతిక అభివృద్ధి మేథో అభివృద్ధి భాష మరియు అక్షరాస్యత అభివృద్ధి సౌందర్య సాంస్కృతిక అభి వృద్ధి ఉంటాయని వీటి ద్వారా పిల్లల కు మంచి అలవాట్లు సంభాషణ కథలు,పాటలు ఆటలు సృజనాత్మకత పూర్వ అక్షరాస్యత నైపుణ్యాలు పూర్వ గణిత భావనలో శాస్త్రీయ పరిజ్ఞానం ఆటపాటలతోటి కూడిన విద్యను అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విమల, శ్యామల ప్రేమలత, కృష్ణవేణి,కిశోర బాలికలు పిల్లల తల్లులు పాల్గొనడం జరిగినది.

# పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు




**భూపాలపల్లి, మహా :** చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కానీ పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఐక్య రాజ్య సమితి తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుం దని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని వారు అన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ , సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు , ఎం.డి. రఫీక్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న , సరోత్తం రెడ్డి , శ్రీ నివాస్ , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద ఎస్ సి లకు మూడు ఎకరాల భూమి

## రెవెన్యూ జేసీ అశోక్ కుమార్




**భూపాలపల్లి, మహా :** భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల మహిళలకు 3 ఎకరాల వ్యవసాయ భూమిని వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేయనున్నట్లు జేసీ అశోక్ కుమార్ తెలిపారు. కొత్తపల్లి గోరి మండలంలోని జగ్గయ్యపేట, చెన్నపూర్ గ్రామాల్లో భూమి కొనుగోలు పథకములో భాగంగా వ్యవసాయ భూములను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ .డి. వెంకటే శ్వర్లు, తహసిల్దార్ లక్ష్మి రాజయ్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని, పేద దళిత కుటుంబాలకు స్థిర జీవనో పాధి కల్పించే లక్ష్యంతో భూమి కొనుగోలు పథకం కొనసాగుతోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హు లైన కుటుంబాలకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి, పట్టాదారులుగా వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయిం చడంతో పాటు సాగు చేయుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ పథకం అమలుతో లబ్దిదారులు వ్యవసాయం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవకాశం లభిస్తోందని అన్నారు. జిల్లాలో భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనసా గుతోందని, ఎంపిక ప్రక్రియలో సమీక్ష, ధృవపత్రాల పరిశీలన, గ్రామస్థాయి సమావేశాల ద్వారా లబ్దిదా రుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంకల్పించిన ఈ పథకం ద్వారా దళితుల ఆర్థికాభి వృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరే షన్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాలు బాగుండాలంటే నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ మహా;** భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ న్యూ శాయంపేట లోని పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధి కారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోశారు. పాఠశాల ఆవరణలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి..... మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ముందు తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అనేది అందుబాటులో ఉండాల న్నారు. సాధారణమైన విద్య కాకుండా నాణ్యమైన విద్యా బోధనా అందుబాటులో ఉండాలన్నారు. వి ద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబో ధన ఉంటుందని, క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధత, జవాబు దారితనం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫా మ్స్ ఎంపీ, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



# స్టాక్ మార్కెట్లు భారీ పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం పతనమయ్యాయి. నిఫ్టీ 50 ఎఫ్ అండ్ ఓ వారాంతపు గడువు ముగియడం, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరగడం, చమురు ధరలు పెరగడం, ట్రంప్ వాణిజ్య ఒప్పందం గడువు సమీపించడం వంటి అంతర్జాతీయ సంకేతాల మధ్య భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో 81,523.16 పాయింట్ల కనిష్టాన్ని తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ 823.16 పాయింట్లు లేదా 1 శాతం క్షీణించి 81,691.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 కూడా 253.2 పాయింట్లు లేదా 1.01 శాతం క్షీణించి 24,888.2 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.73 శాతం, 1.90 శాతం నష్టపోయాయి. అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే స్థిరపడ్డాయి. నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ 2.02 శాతం క్షీణించగా, ఫీనిక్స్, గోద్రెజ్ ప్రాపర్టీస్, అనంత్ రాజ్, డీఎల్ఎఫ్, ప్రెస్టీజ్, శోభా, బ్రిగేడ్, మాక్రోటెక్ డెవలపర్స్ 3 శాతం వరకు నష్టపోయాయి. నిఫ్టీ ఎనర్జీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో, పీఎస్యూ బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ 1 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ లోని 30 షేర్లలో 27 నష్టాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, టైటాన్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్టీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 2 శాతానికి పైగా నష్టపోయాయి. మార్కెట్లలో అస్థిరతను అంచనా వేసే ఫియర్ ఇండెక్స్ (ఇండియా వీఐఎక్స్) 2.54 శాతం పెరిగి 14.01 పాయింట్ల వద్ద స్థిరపడింది.

# కొత్త వ్యాక్సిన్ తయారీకి భారత్ బయోటెక్, జీఎస్‌కే భాగస్వామ్యం

వ్యాక్సిన్ ఆవిష్కరణలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్) జీఎస్‌కే పీఎల్‌సీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తున్న తీవ్రమైన బ్యాక్టీరియల్ డయేరియా అయిన షిగెల్లోసిస్‌ను పరిష్కరించేందుకు ఈ భాగస్వామ్యం తోడ్పడుతుందని ఇరు సంస్థలు తెలిపాయి. డయేరియా వ్యాధికి కారణం అవుతున్న షిగెల్లా అనే బ్యాక్టీరియా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుంది. దాని తీవ్రత, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎమ్ఆర్‌మందులను తట్టుకునే స్వభావం)పై ఆందోళనలు పెరుగుతున్నాయి. అయితే షిగెల్లాను కట్టడి చేసేందుకు ఇప్పటివరకు లైసెన్స్ పొందిన వ్యాక్సిన్ లేదు. క్లినికల్ ట్రయల్స్, రెగ్యులేటరీ అనుమతుల ద్వారా ఈ బ్యాక్టీరియాకు విరుగుడుగా 'ఆల్ట్‌సాన్‌ఫ్లెక్స్ 123'ను అభివృద్ధి చేయడానికి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్), జీఎస్‌కే పీఎల్‌సీ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి.



వ్యాక్సిన్ అభివృద్ధికి జీఎంఎంఏ టెక్నాలజీ


జనరలైజ్డ్ మాడ్యూల్స్ ఫర్ మెంబ్రేన్ యాంటిజెన్స్ (జీఎంఎంఏ) టెక్నాలజీని ఈ వ్యాక్సిన్ కోసం ఉపయోగిస్తున్నట్లు భారత్ బయోటెక్ తెలిపింది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి బ్యాక్టీరియా బాహ్య పొరలను ఉపయోగించే వినూత్న విధానం. ఈ చౌకైన తయారీ ప్రక్రియ ద్వారా టీకాను మరింత తక్కువ ధరల్లో అందించవచ్చని తెలిపింది.

**క్లినికల్ ట్రయల్స్..**

యూరప్‌లో మొదటి దశ ట్రయల్స్ అనుకూలంగా వచ్చాయని భారత్ బయోటెక్ తెలిపింది. ఆఫ్రికాలో రెండో దశ ట్రయల్స్‌లో 9 నెలల చిన్నారులపై ఎలాంటి భద్రతా సమస్యలు కనిపించలేదని పేర్కొంది. వ్యాక్సిన్ రోగనిరోధక శక్తి లక్ష్యాలను చేరుకున్నట్లు 2024 నుంచి మధ్యంతర ఫలితాలు ధ్రువీకరిస్తున్నాయని తెలిపింది. ప్రస్తుతం ఫేజ్ 3 ట్రయల్స్ జరుగుతున్నట్లు చెప్పింది. త్వరలో ఈ వ్యాక్సిన్‌ను వినియోగదారులకు అందిస్తామని ధీమా వ్యక్తం చేసింది. రోటావైరస్, టైఫాయిడ్, పోలియో, కలరా, సాల్మొనెల్లా వంటి డయేరియా వ్యాధి వ్యాక్సిన్లలో కంపెనీ నాయకత్వాన్ని భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా వివరించారు. యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పేద జనాభాకు సరసమైన ధరలకు వ్యాక్సిన్ అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ తయారీకి జీఎస్‌కేతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ప్రపంచ ఆరోగ్యంపట్ల సంస్థ నిబద్ధతను హైలైట్ చేస్తుందని చెప్పారు.

# ఏటా రూ.50 లక్షలు సరిపోతుందా?

ప్రముఖ కంపెనీ, సరిపడే అనుభవం, నైపుణ్యాలు ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు జీతాలు రూ.లక్షల్లో ఉంటాయని తెలిసిందే కదా. అయితే పెరుగుతున్న జీవనశైలి, ఖర్చులకుతోడు బెంగళూరు వంటి లివింగ్ కాస్ట్‌లు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ జీతం ఏమాత్రం సరిపోదని కొందరు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి చెందుతున్న ఐటీ రంగంలో బెంగళూరులో నివసిస్తున్నవారికి సంవత్సరానికి రూ.50 లక్షలు (ఎల్‌పీఏ) సరిపోతుందా.. అని సామాజిక మాధ్యమాల వేదికగా టెకీలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు కొందరికి రూ.50 లక్షలు ఇస్తున్నా దాని విలువ సగానికి తగ్గి రూ.25 లక్షలకు సమానమైందా? అంటూ ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో ధ్రువీకరించాలని కోరుతున్నారు. అవికాస్తా వైరల్‌గా మారుతున్నాయి. సౌరవ్ దత్తా అనే టెకీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ..'బెంగళూరు ఐటీ పరిశ్రమలో చాలా మంది రూ.50 ఎల్‌పీఏ సంపాదిస్తున్నారని విన్నాను. వారు పెరిగిన సీటీసీ లేదా రూ.50 ఎల్‌పీఏ


Sourav Dutta @Dutta_Souravd · 23h
I hear so many people earning 50LPA in Bangalore IT sector.

Either they're stating inflated CTC or 50LPA is the new 25LPA.

Can some techies confirm?

502 561 10K 1.4M


Kushagra
@k452kk

50L is the new 10L. Most earn 1Crs+++.

రూ.25 ఎల్‌పీఏతో సమానమని చెబుతున్నారు. కొంతమంది టెక్కీలు ధ్రువీకరించగలరా?' అని కోరారు. అందుకు ప్రతిస్పందనగా నెటిజన్లు రిప్లై ఇస్తున్నారు. రూ.50 ఎల్‌పీఏ కూడా నగరంలోని హై కాస్ట్ టెక్ వాతావరణంలో సరిపోదని కొందరు పేర్కొన్నారు. 'రూ.50 ఎల్‌పీఏ ప్రస్తుతం రూ.10 ఎల్‌పీఏతోనే సమానం. చాలా మంది రూ.1 కోటి కంటే ఎక్కువే సంపాదిస్తున్నారు' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. బెంగళూరులో రూ.1 కోటి కంటే ఎక్కువ సంపాదించకపోతే సమయం వృథా అని మరొకరు కామెంట్ చేశారు. సామాన్లు ప్యాక్ చేసుకుని వెళ్లిపోవడమే బెటర్ అని సూచించారు.

# పసిడి మళ్లీ పైపైకి.. తులం ఎంతంటే..

స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్న బంగారం ధరల్లో మార్పులొస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే పసిడి ధరలు ఈ రోజు పెరిగాయి. వివిధ ప్రాంతాల్లో గురువారం రోజున గోల్డ్ రేట్లుఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.91,000 (22 క్యారెట్స్), రూ.99,280 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా ఏకంగా రూ.800, రూ.880 పెరిగింది. చెన్నైలో గురువారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.800, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.880 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.91,000 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.99,280 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని



నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.800 పెరిగి రూ.91,150కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.880 పెరిగి రూ.99,430 వద్దకు చేరింది.

## వెండి ధరలు

బంగారం ధరల మాదిరిగా కాకుండా గురువారం వెండి ధర(Silver Prices)లు తగ్గాయి. కేజీ వెండి రేటు నిన్నటితో పోలిస్తే రూ.100 క్షీణించింది. దాంతో కేజీ సిల్వర్ ధర రూ.1,18,900గా ఉంది.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# వింత రైల్వే వంతెన.. భయపెడుతున్న 90 డిగ్రీల మలుపు..

**భోపాల్:** మనం ఎన్నో రైల్వే వంతెనలను చూసి ఉంటాం. కానీ ఇప్పుడు మనం చూడబోయే రైల్వే వంతెనను ఎక్కడా చూసి ఉండం. ఆ వంతెన మన ఊహకు అందని రీతిలో నిర్మితమయ్యింది. ఈ వింత రైల్వే వంతెన గురించి తెలుసుకున్న వారంతా దానిని చూసేందుకు పరుగులు తీస్తున్నారు. మధ్య ప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ఐష్‌బాగ్ స్టేడియం సమీపంలో నిర్మించిన ఈ రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) అధికారికంగా ప్రారంభించకముందే, చర్చనీయాంశంగా మారింది. ఈ వంతెన అత్యంత విచిత్రంగా 90 డిగ్రీల మలుపును కలిగి ఉండటాన్ని అందరూ విశేషంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు స్థానికులు వంతెన ఇలావుంటే ప్రమాదాలు జరుగుతాయేమోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన నిర్మాణానికి భూమి కొరత ఎదురుకావడం సమీపంలోనే మెట్రో రైలు స్టేషన్ ఉండటంతో వంతెను ఈ విధంగా నిర్మించక తప్పలేదని వంతెను నిర్మించిన అధికారులు చెబుతున్నారు. ఈ వంతెన మహామైకా బాగ్, పుష్పా నగర్,స్టేషన్ ప్రాంతం నుండి న్యూ భోపాల్‌కు ప్రజల రాకపోకలను సులభతరం చేయనుంది. 2023, మార్చిలో దీని నిర్మాణానికి ముందు.. ఇది పూర్తయ్యాక ఐష్‌బాగ్ ప్రాంత ప్రజలు రైల్వే క్రాసింగ్ వద్ద వేచి ఉండాల్సిన పని లేదని అధికారులు చెప్పారు. మూడు లక్షల మంది ఈ వంతెన కారణంగా ప్రయోజనం పొందుతారని కూడా తెలిపారు. రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఓవర్‌బ్రిడ్జి 648 మీటర్ల పొడవు, 8.5 మీటర్ల వెడల్పు కలిగివుంది. అయితే ఈ వంతెనలో ఉన్న 90 డిగ్రీల మలుపు కారణంగా పలువురు ప్రమాద భయం ఉంటుందని అంటున్నారు. సోషల్ మీడియా యూజర్స్, స్థానికులు ఈ వంతెన డిజైన్‌పై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ రకమైన మలుపు ప్రమాదాలకు దారితీయవచ్చని, వాహనాలకు ఈ మలుపును గమనించడం కష్టంగా మారవచ్చని అంటున్నారు. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (బ్రిడ్జి డిపార్ట్‌మెంట్) చీఫ్ ఇంజనీర్ వి డి వర్మ మీడియాతో మాట్లాడుతూ మెట్రో స్టేషన్ కారణంగా, ఈ ప్రాంతంలో పరిమితమైన భూమి లభ్యత ఉంది.



అందుకే వంతెనను ఇలా నిర్మించడం తప్ప మరో మార్గం లేదు. ఈ ఓవర్‌బ్రిడ్జిపై చిన్న వాహనాలు మాత్రమే నడుస్తాయని, భారీ వాహనాలను అనుమతించబోమని ఆయన అన్నారు.



# కట్నంగా బైక్, నగదుతోపాటు కిడ్నీ కూడా ఇవ్వాల్సిందే..

ఇటీవల కాలంలో పెళ్లిళ్లు మూణ్నాళ్ల ముచ్చటలా ఉంటున్నాయి. భార్యభర్తల్లో ఎవరో ఒకరి వివాహేతర సంబంధాలు, సోషల్ మీడియా క్రేజ్ వంటి రకరకాల కారణాలతో వైవాహిక బంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. మరికొన్ని చోట్ల వరకట్నం దంపతుల పాలిట శాపంగా మారి బాంధవ్యాన్ని ముక్కలు చేస్తోంది. ఎన్నో వరకట్నం కేసుల్లో నగదు లేదా బంగారం వంటి అత్తింటి డిమాండ్లు గురించి విని ఉంటాం. కానీ ఇలాంటి డిమాండ్లతో కూడిన వరకట్నం కేసు మాత్రం ఇదే మొదటిది. వివరాల్లోకెళ్తే..బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాకు చెందిన దీప్తి అనే మహిళకు 2021లో అదే గ్రామానికి చెందిన యువకుడితో వివాహం జరిపించారు పెద్దలు. పెళ్లైన రెండు నెలల వరకు వారి వైవాహిక జీవితం సాఫీగా సాగిపోయింది. ఆ తర్వాత నుంచి కష్టాలు మొదలయ్యాయి. పెళ్లిలో ఇచ్చిన కట్నం సరిపోదంటూ.. బైక్, మరికొంత నగదు ఇవ్వాల్సిందే అంటూ దీప్తిపై ఒత్తిడి తీసుకువచ్చారు అత్తింటివారు. అక్కడి వరకు బాగానే ఉంది.

ఇప్పుడూ మా అబ్బాయి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అతడి కోసం కిడ్నీ కూడా దానం చేయాలంటూ డిమాండ్ చేశారు. అయితే దీప్తి భర్త పెళ్లికి ముందు నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నడు. కానీ దీప్తికి ఆ విషయం పెళ్లైన తర్వాతే తెలిసింది. మొదట్లో అత్తింటి వారి డిమాండ్లు ప్రతీఇంట్లో ఉండేవే కదా అని తేలిగ్గా తీసుకుంది. అది రాను రాను మితిమీరి..ఆమెను ఇంట్లో నుంచి వెళ్లగొట్టేంత వరకు దారితీశాయి.

ఆమె కిడ్నీ ఇచ్చేందుకు నిరాకరించడంతోనే కుటుంబంలో మరింత ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దీంతో పోలీసులను సంప్రదించింది దీప్తి. ఆ నేపథ్యంలో అధికారులు ఇరువురి కుటుంబాల మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నం చేయగా.. అది కూడా విఫలమైంది. అదీగాక అత్తింటి వేధింపులతో విసుగుపోయిన దీప్తి భర్తతో కలిసి ఉండేందుకు నిరాకరించి, విడాకులు కావాలంటూ కోర్టుని ఆశ్రయించింది. అందుకు భర్త మాత్రం ససేమిరా అంటున్నాడు.

అలాగే పోలీసులు దీప్తి ఫిర్యాదు మేరకు ఆమె భర్తతోపాటు మరో ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు అధికారులను సైతం విస్తుపోయేలా చేసింది. ఎక్కడైనా వరకట్నం కేసులో..అధిక డబ్బు లేదా బంగారం కోసం డిమాండ్ చేయడం వంటివి ఉంటాయి ఏకంగా ఓ వ్యక్తి అవయవాన్ని సైతం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసిన వింత కేసు ఇదేనని చెబుతున్నారు అధికారులు.

# స్కార్పియో బీభత్సం..

## మహిళా కానిస్టేబుల్ మృతి.. ఇద్దరు పోలీసులకు తీవ్రగాయాలు

**పట్నా:** బీహార్‌లోని పట్నాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీకృష్ణ పురి ప్రాంతం సమీపంలోని అటల్ పాత్‌పై బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన స్కార్పియో వాహనం గస్తీలో ఉన్న పోలీసులను ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలోని ఒక మహిళా కానిస్టేబుల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరో ఇద్దరికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. శ్రీకృష్ణ పురి పోలీస్ స్టేషన్ సిబ్బంది అటల్ పాత్ వెంట వెళుతున్న సాధారణ వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. సబ్‌ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్‌తో కూడిన బృందం ఒక కారును తనిఖీ చేస్తుండగా, వెనుక నుంచి అధిక వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. పోలీసులు తనిఖీ చేస్తున్న వాహనాన్ని ఢీకొంది. ఫలితంగా ముగ్గురు పోలీసు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పట్నా సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ అవకాష్ కుమార్ తెలిపిన ప్రకారం గాయపడిన



సిబ్బందిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహిళా కానిస్టేబుల్ మృతిచెందగా, మిగిలిన ఇద్దరి పరిస్థితి స్థిరంగా ఉందన్నారు. ఘటన జరిగిన వెంటనే స్కార్పియో డ్రైవర్ పరారయ్యాడు. వాహనంలో ఉన్న ఇద్దరు ప్రయాణికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఇస్మార్ట్ ఆటోవాలాకు బిగ్ షాక్

ఆటో నడపకుండానే.. కత్తిలాంటి ఐడియాతో నెలకు లక్షల్లో సంపాదిస్తున్నాడంటూ ఓ ఆటోవాలా గురించి సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరిగింది. నిజనిర్ధారణలోనూ.. అది వాస్తవమేనని తెలిసేసరికి వహ్ అనుకున్నారంతా. ప్రముఖులు సైతం బ్రిలియంట్ అంటూ మెచ్చుకున్నారు. అయితే ఆ ప్రచారమే ఇప్పుడు అతని పాలిట శాపంగా మారింది. లింక్డిన్‌లో వెన్యూమోంక్ కో ఫౌండర్ రాహుల్ రుపానీ ఆ ఆటోడ్రైవర్ కథనాన్ని షేర్ చేశారు. బంద్రాకుర్లా కాంప్లెక్స్‌లోని యూఎస్ కన్సులేట్ బయట ఆటోను పార్క్ చేసి.. వచ్చిపోయే సందర్శకుల సామాన్లను క్లాక్ రూమ్ తరహాలో ఆటోలో భద్రపరిచి సంపాదన చేస్తున్నాడతను. అలా ఒక్కో కస్టమర్ దగ్గరి నుంచి రూ.1000 చొప్పున.. నెలకు రూ.ఐదు లక్షల నుంచి 8 లక్షల దాకా సంపాదిస్తున్నాడంటూ ఆయన స్టోరీ షేర్ చేశారు. హర్ష్ గోయెంకాలాంటి ప్రముఖులు సైతం ఆ ఆటోవాలా బుర్రకు ఫిదా అయిపోయారు. అయితే అతని కథనాలకు ముంబై పోలీసులు స్పందించారు. ఆ ఆటో డ్రైవర్ లాగే మరో 12 మంది అక్కడే అదే పనిలో ఉన్నట్లు తెలుసుకున్నారు. తక్షణమే ఆ జాగా ఖాళీ చేయాలంటూ అందరికీ సమన్లు జారీ చేశారు. "యూఎస్ కన్సులేట్ బయట భద్రతా కారణాల దృష్ట్యా పార్కింగ్ నిషేధిస్తున్నాం. ఆటో డ్రైవర్లు కేవలం ప్యాసింజర్లను అక్కడ దించి వెళ్లిపో



వాలే తప్ప ఆ పరిసర ప్రాంతాల్లో కనిపించకూడదు అంటూ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ నిర్ణయంపై విమర్శలు రావడంతో ముంబై పోలీసులు మళ్లీ స్పందించారు. "ఆ ఆటో డ్రైవర్‌కు లైసెన్స్ ఇచ్చింది ఆటో నడుపుకోవడానికి. అంతేగానీ లాకర్ సేవలు అందించడానికి కాదు. అతను మాత్రమే కాదు.. అతనిలా మరికొందరు డ్రైవర్లు అదే పనిలో ఉన్నారని మా విచారణలో తేలింది. కేవలం డ్రైవర్లకు మాత్రమే కాదు.. సమీపంలోని దుకాణాదారులకు కూడా లాకర్ సర్వీసులు నడిపించేందుకు అనుమతులు లేవు. ఒకవేళ ఎవరైనా అలా నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు" అని ముంబై పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. పాపం.. బ్రిలియంట్ ఐడియాతో వైట్ కాలర్ జీతగాళ్లకు కూడా దక్కని సంపాదనతో బిజినెస్ చేస్తున్నాడని పొగిడేలోపే ఆ ఆటో డ్రైవర్‌కు బిగ్ షాక్ తగిలింది.

మహా పత్రిక
సినిమా వార్తలు | MOVIE NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 13-06-2025



# మా అందమే మాకు ఆయుధం..

## గ్లామర్ షోలో అస్సలు తగ్గేదే లే

గ్లామర్ గ్లామర్.. ఎటు చూసినా అదే.. చూడ్డానికి రెండు కళ్లు సరిపోవట్లేదే నమ్మండి..! ఏ హీరోయిన్‌ను తీసుకున్నా డోస్ పెంచుతూనే ఉన్నారు. కావాలంటే కీర్తి సురేష్‌నే తీసుకోండి.. బేబీ జాన్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన ఈ భామ. ఆ తర్వాత ప్రతీ 10 రోజులకోసారి క్రమం తప్పకుండా ఫోటోషూట్ చేస్తున్నారు. కొణిదెల వారమ్మాయి నిహారిక సైతం ఆ మధ్య మద్రాస్‌కారన్‌లో మాంచి గ్లామర్ సాంగ్ ఒకటి చేసారు. తెలుగులో ఆఫర్స్ లేకపోయినా.. తమిళంలో ఉనికి చాటుకుంటున్నారు నిహారిక. ఈమె గొడవ కాసేపు వదిలేసి మన తంగం వైపు చూద్దాం పదండి..! అదేనండీ జాన్వీ కపూర్ గురించే మనం చెప్పేది. దేవరలో ఉప్పొంగే గ్లామర్ షో చేసిన ఈ బ్యూటీ.. బయట కూడా తగ్గేదే లే అంటున్నారు. పెద్దిలోనూ పర్ఫార్మెన్స్‌తో పాటు అందాల ఆరబోతలో నో కాంప్రమైజ్ అంటున్నారు జాన్వీ. కొన్నాళ్లుగా ఫామ్‌లో లేని పూజా హెగ్డే.. 2025నే నమ్ముకున్నారు. ఇందులో ఆల్రెడీ సూర్య రెట్రో పోయింది.. ఆశలన్నీ కూలీ, జన నాయగన్‌పైనే ఉన్నాయి. సినిమాలు చేసినా చేయకపోయినా సోషల్ మీడియాలో గ్లామర్ షోకు ఏ ఢోకా లేకుండా చూసుకుంటున్నారు ఈ జిగేల్ రాణి. సమంత, తమన్నా, కియారా అద్వానీ లాంటి సీనియర్స్.. భాగ్య శ్రీ బోర్సే, శ్రీలీల లాంటి జూనియర్లు సైతం సోషల్ మీడియాను హీట్ ఎక్కిస్తూనే ఉన్నారు.





# టాలీవుడ్‌లో తీవ్ర విషాదం


## సీనియర్ నిర్మాత కె. మహేంద్ర కన్నుమూత



తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) మంగళవారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్త తెలిసి పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం గుంటూరులో జరగనున్నాయి. తన సినీ ప్రస్థానాన్ని ప్రొడక్షన్ కంట్రోలర్‌గా ప్రారంభించారు మహేంద్ర. అనంతరం దర్శకత్వ శాఖలో శిక్షణ తీసుకుని, నిర్మాతగా పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. గీతా ఆర్ట్స్ పిక్చర్స్, ఏఏ ఆర్ట్స్ పతాకాలపై ఆయన దాదాపు 50కి పైగా సినిమాలను నిర్మించారు. తెలుగు సినిమా హైదరాబాద్‌కు తరలిన అనంతరం, ఏఏ ఆర్ట్స్ బ్యానర్‌పై నటుడు శ్రీహరిని హీరోగా పరిచయం చేసిన ఘనత మహేంద్రకే చెందుతుంది.

# తొలిసారి బేబి బంప్‌తో కనిపించిన లావణ్య త్రిపాఠి...

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.



# ప్రత్యేక ప్రపంచం.. బన్నీ త్రిపాత్రాభినయం..

## అట్లీ ప్లాన్ మామూలుగా లేదుగా!

అల్లు అర్జున్ కొత్త సినిమా చిత్రీకరణకు అంతా సిద్ధమైంది. ఇక ఆల్ సెట్ గో... అంటూ అల్లు అర్జున్ చిత్రీకరణలో పాల్గొననున్నారు. అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ ఓ హీరోయిన్‌గా నటిస్తారు. మృణాల్ ఠాగూర్, జాన్వీ కపూర్ కూడా హీరోయిన్లుగా నటించనున్నారనే ప్రచారం సాగుతోంది. కాగా ఈ సినిమా చిత్రీకరణ ఈ వారంలోనే ప్రారంభం కానుందని తెలిసింది. దాదాపు ఇరవై రోజుల పాటు ముంబైలో జరగనున్న ఈ సినిమా తొలి షెడ్యూల్ చిత్రీకరణలో అల్లు అర్జున్, మృణాల్ ఠాగూర్ పాల్గొంటారని, వీరిద్దరి కాంబినేషన్‌లో కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణను దర్శకుడు అట్లీ ప్లాన్ చేశారని సమాచారం. ఈ షెడ్యూల్‌లోనే ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను సైతం షూట్ చేసేలా సన్నాహాలు చేస్తున్నారట అట్లీ. అయితే ఈ తొలి షెడ్యూల్ షూటింగ్‌లో దీపికా పదుకోన్ పాల్గొనరట. ఇక ఈ సినిమా కోసం ఓ ప్రత్యేక ప్రపంచాన్ని అట్లీ సృష్టిస్తున్నారని, ఇందులో అల్లు అర్జున్ త్రిపాత్రాభినయం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ విషయాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





# రష్మిక షేర్ చేసిన ఈ ఒక్క ఫొటోకి పిచ్చి లైక్స్..

కన్నడ బ్యూటీ రష్మిక హవా మాములుగా లేదు. ఈ అమ్మడు పుష్ప, యానిమల్, ఛావా వంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో మోస్ట్ క్రేజీయస్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవలి కాలంలో ఆమె చేసిన ప్రతి సినిమా 1000 కోట్ల కలెక్ట్ చేసి ఆమెను స్టార్ హీరోయిన్ గా మార్చేసింది. అయితే.. ఆ మూడు సినిమాల్లోనూ ఆమె భార్య పాత్ర పోషించడం విశేషం. ఈ రికార్డ్ రష్మికకే సొంతం కాగా, ఈ విషయంలో నాగార్జున కూడా రష్మికపై ప్రశంసలు కురిపించాడు. గత మూడేళ్లలో మా స్టార్ హీరోల్లో ఎవరూ 2000, 3000 కోట్లు గడించలేదు. కానీ రష్మిక ఆ అరుదైన రికార్డ్ ను దక్కించుకుంది అంటూ కుబేర సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాగార్జున ఇచ్చిన ఎలివేషన్ కి రష్మిక స్టేజ్ మీద ఉబ్బితబ్బిబ్బయింది ప్రస్తుతం రష్మిక కుబేర సినిమా చేస్తున్నారు. కింగ్ నాగ్, ధనుష్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా శేఖర్ కమ్ముల డైరెక్షన్లో తెరకెక్కుతుండగా, మూవీని జూన్ 20 న విడుదల చేయనున్నారు. ఇటీవల కుబేర టీం చెన్నైలో ఓ ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేసింది. ఆ ఈవెంట్‌లో తాను చాలా ఎంజాయ్ చేశానని ట్వీట్ చేసింది రష్మిక. తన చిన్నతనాన్ని గడిపిన చెన్నైలో ఈ ఈవెంట్ జరగడం ఒకెత్తైతే.. ఈ ఈవెంట్లో కింగ్ నాగ్, ధనుష్‌తో క్యాండిడ్ మూమెంట్స్‌ను పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొంది. అలానే కొన్ని పిక్స్ కూడా షేర్ చేసింది. అయితే ఓ పిక్ అందరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆ పిక్ స్పెషాలిటీ ఏంటంటే.. కింగ్ నాగార్జున రష్మికకి ఏదో చెబుతుంటే... ఆయాన కాళ్ల దగ్గర కూర్చుని రష్మిక వింటుంది. ఇంత ఎదిగిన కూడా రష్మిక సింప్లిసిటీ.. పెద్దలకు గౌరవించడం చూస్తుంటే తెగ ముచ్చటేస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే రష్మిక చిక్కుల్లో కూడా పడింది. ఈవెంట్‌లో మాట్లాడిన రష్మిక.. నా బాల్యం ఇక్కడే గడిపాను కాబట్టి చెన్నైకి నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంది. నాన్న ఇక్కడే పనిచేసినందున మేము చెన్నైలోనే నివసించాం. నేను రష్కిన్ అనే పాఠశాలలో చదువుకున్నాను. ఇప్పుడు ఆ పాఠశాల ఉందో లేదో నాకు తెలియదు. ఆ తర్వాత, మేము కూర్గ్‌కు వెళ్లాము. నేను నేర్చుకున్న మొదటి భాష తమిళం అని రష్మిక చెప్పడంతో కన్నడిగులు మండిపడుతున్నారు. ఇప్పటికే కమల్ కన్నడని తక్కువ చేసి తమిళ భాషని పై స్థానంలో నిలబెట్టాడని కన్నడిగులు ఫైర్ మీదున్నారు. ఇప్పుడు రష్మికపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, దీనిపై అమ్మడు స్పందిస్తుందా అనేది చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com